ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు..

- ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బందితో కలెక్టర్ జి రవినాయక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 12,ప్రభాతవార్త : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికలు నిర్వహించాలని కలెక్టర్ జి రవినాయక్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయల ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి మీడియాతో మాట్లాడారు. ప్రిసైడింగ్ అధికారులు,పోలింగ్ సిబ్బంది,సూక్ష్మ పరిశీలకులు , ఇతర అధికారులకు సూచనలు సలహాలు అందించారు. సకాలంలో పోలింగ్ ప్రారంభించాలన్నారు. ఎన్నికల సామాగ్రి పూర్తి భద్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ముగిసే వరకు మొత్తం టీం అక్కడే ఉండాలని, సరైన విధానంలో సీల్ వేయాలని అనంతరం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్ వద్ద పోలింగ్ బాక్సులను అప్పగించాలన్నారు. ఎక్కడైనా ఏదైనా పొరపాటు జరిగినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ సీతారామారావు, ఏఎస్పీ రాములు మాట్లాడారు. పోలింగ్ కేంద్రంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల నిర్వహణకుగానూ భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, 5రూట్లుగా విభజించి చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మహేశ్,ఎన్నికల నోడల్ అధికారులు,తాసిల్దార్లు,పీవో, ఏపీవోలు , సిబ్బంది పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా..

ఐదు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు..

నారాయణపేట ప్రతినిధి,మార్చి 12 ప్రభాతవార్త : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 5 పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు విధులలో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. ఆదివారం ఉదయం జిల్లా కేంద్రంలోని జ్యోతిభాపూలె పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్ పంపిణీ కేంద్రం వద్ద పోలీస్ అధికారులకు భద్రతాపరమైన సూచనలు డీఎస్పీ సత్యనారాయణ, ఎన్నికల సిబ్బంది మెటీరియల్ తీసుకున్న తర్వాత రూట్ల వారిగా పోలీస్ ఎస్కార్టుతో పోలింగ్ కేంద్రాలకు భద్రంగా చేరుకోవడం జరిగిందని నేడు ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు గుంపులు గుంపులుగా ఉండరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తులో ఉన్న పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రూట్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు పోలింగ్ కేంద్రాలను తరచుగా తనిఖీ చేస్తుండాలని డీఎస్పీ తెలిపారు. అదేవిధంగా మక్తల్‌లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ బూతును ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక తహసిల్దార్ తిరుపతయ్య, మక్తల్ సిఐ సీతయ్య సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు

ఖరీఫ్ కోటా ఉన్నట్లా..లేనట్లా..?

ఖరీఫ్ కోటా టోకెన్‌లు ఎవరికిచ్చారు..ఎవరు బియ్యం పెట్టారు..

అడ్డదిడ్డంగా ప్యాడీ కేటాయింపులు ఎందుకు..మళ్లీ ట్రాన్స్ఫర్ ఎందుకు.?

10 రోజులుగా గోదాముల దగ్గర మూలుగుతున్న లారీలు అక్కడే ఉండిపోయిన 25ఏసీకే ల బియ్యం..!

వనపర్తి ప్రతినిధి,మార్చి 12 ప్రభాతవార్త: వనపర్తి సీఎమ్ఆర్ బియ్యం దించుకోవడంలో అధికారులు మిల్లర్లను అయోమయానికి గురి చేస్తున్నారు. ఫిబ్రవరి 28వ తేదీతో ఖరీఫ్ కు సంబందించి ప్రభుత్వం లాస్ట్ డేట్ ను ప్రకటించడంతో అధికారులు ఖరీఫ్ కు సంబందించిన సీఎమ్ఆర్ బియ్యాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అందులో బాగంగానే జిల్లాలోని కొందరు మిల్లర్లు ఫిబ్రవరి 28వ తేదీన ఖరీఫ్ కు సంబందించిన బియ్యాన్ని సూగూరు, శ్రీరంగాపురం, వెల్టూరు, మదనాపురం గోదాములకు పంపారు. ఇది ఇలా ఉండగానే అధికారులు ఖరీఫ్ బియ్యం కు బదులు రబీ బియ్యాన్ని గోదాముల్లో దించాలని ఆదేశాలు జారీ చేయడంతో కొందరు మిల్లర్లు అయోమయంలో పడ్డారు. ఇంతకు ఖరీఫ్ కోటా పూర్తి అయినట్లా, మిగిలి ఉందా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. అసోసియేషన్ ఆధ్వర్యంలో రబీ కోటా కు సంబందించిన వే బిల్లులతో దాదాపు 25కు పైగా లారీలు గత ఫిబ్రవరి 28నుండి 25 ఏసీకే ల బియ్యంతో అక్కడే మూలుగుతున్నాయి. ఇదిలా ఉండగా అధికారులు వీరాయపల్లి గోదాం కు తీసుకెళ్లి రబీ సీజన్ కు సంబందించి బియ్యం దించాలని ఆదేశాలు ఇచ్చారు. తమ కు టోకెన్లు ఇచ్చి ఇలా ఎందుకు చేస్తున్నారని కొందరు మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు., కొందరు పీడీఎస్ దందా చేసే వ్యక్తులకు ఏమైనా ఖరీఫ్ టోకెన్లు ఇచ్చారా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాయిల్డ్ మిల్లులకు పెద్దఎత్తున ధాన్యం కేటాయించడం ఎందుకు మళ్లీ అక్కడి నుండి చిన్న మిల్లులకు వడ్లను(ప్యాడీ) బదిలీ చేయడం ఎందుకు అని ఇందులో ఏం జరుగుతుంది అని ఎవరు లబ్దిపొందుతున్నారని కొందరు మిల్లర్లు ప్రశ్నిస్తున్నారు. తమకు మొదటగా ఇచ్చిన విధంగా ఖరీఫ్ సీజన్ పేరుతోనే తమ బియ్యాన్ని సూగూరు, శ్రీరంగాపురం, వెల్టూరు, మదనాపురం గోదాముల్లో దించుకోవాలని కొందరు మిల్లర్లు కోరుతున్నారు.

గోదాముల దగ్గర నిలిచి పోయిన సీఎమ్ ఆర్ బియ్యం లారీలు

సోసియేషన్ ఇచ్చిన టోకెన్

ఎమ్మెల్సీ ఎన్నికలకు.. సర్వం సిద్ధం..

- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆయా జిల్లాల కలెక్టర్లు
- ఉమ్మడి జిల్లాలో 52పోలింగ్ కేంద్రాలు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న ఉపాధ్యాయులు
- నేటి సాయంత్రం వరకు మద్యం దుకాణాలు బంద్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 12, ప్రభాతవార్త : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి జిల్లాలో 52 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 8536 మంది సోమవారం ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆయా సంఘాల సభ్యులు తమ నేతలకు మద్దతుగా చేపట్టిన ప్రచారం శనివారంతో ముగిసింది. ఓటు హక్కు అంకెల ఆధారంగా ప్రాధాన్యత క్రమంలో వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఆదివారం మధ్యాహ్నం వరకు ఎన్నికల సామాగ్రి పంపిణీని కేంద్రాలను కలెక్టర్లు సందర్శించి సూచనలు సలహాలు అందించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం జిల్లాల అధికార యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన కాటేపల్లి జనార్దన్‌రెడ్డి పదవీకాలం ఈనెలతో ముగియనున్నది. ఈ నేపథ్యంలో సోమవారం జరుగనున్న ఎన్నికలో 21మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆయా సంఘల నేతలు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ ఎన్నికలు చాలా కీలకంగా మారనున్నాయి. ఈ ఏడాదిలోనే సాధారణ ఎన్నికలు సైతం రానున్న నేపథ్యలో మరింత ప్రాధాన్యత సంతరించుకోనున్నాయి.

ఓటింగ్ విధానం ఇలా..

ఎమ్మెల్సీ ఎన్నికలు సాధారణ ఎన్నికలకు కాస్త భిన్నంగా ఉంటాయి. ఇందులో సంఖ్య(నెంబర్) ఆధారంగా ఓటింగ్ ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. బరిలో నిలిచిన అందరు అభ్యర్థులకు తమ ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. ఒకటి తర్వాత రెండు ఇలా సంఖ్యతో ప్రాధాన్యత ఇవ్వాలి. 1 ఇవ్వకుండా 2,3,4 ఇలా ప్రాధాన్యత ఇచ్చిన ఆ ఓటు చెల్లుబాటు కాదు. పోలింగ్ అధికారులు ఇచ్చే స్కెచ్ పెన్ ఆధారంగా అభ్యర్థుల పేరు పక్కన ఉన్న గడిలో (1,2,3,4,5) నెంబర్ వేయాల్సి ఉంటుంది. ఇలా బరిలో ఉన్న మొత్తం అభ్యర్థులందరికీ తమ ప్రాధాన్యత సంఖ్య ద్వారా ఇవ్వొచ్చు. బ్యాలెట్ పత్రం పై ఎలాంటి గీతలు కానీ రాతలు రానీ ఉండొద్దు. ఇందులో నోటా అవకాశం ఉండదు.

జిల్లాలో 15 కేంద్రాలు ఏర్పాటు :

జి రవినాయక్,కలెక్టర్ మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ జిల్లాలో 15పోలింగ్ కేంద్రా లు ఏర్పాటు చేశాం. మొత్తం 3461 మంది ఓటు హక్కు వినయోగించుకోనున్నారు. ఇందు లో 1881 పురుషులు,1580 స్త్రీలు ఉన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే జిల్లా అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఎక్కడ కూడా పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నాం.

పకడ్బందీగా చర్యలు :

ఎస్పీ నరసింహ, మహబూబ్‌నగర్

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నాం. మహబూబ్‌నగర్ జిల్లాలో సైఎక్కడికక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశాం. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఉంటుంది. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బంది జరగకుండా చర్యలు తీసుకున్నాం. శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు మద్యం దుకాణాలు మూసివేయించాం.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం..

- ఉపాధ్యాయులు నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మార్చి12 ప్రభాతవార్త:ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్న మహబూబ్‌నగర్-రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు నాగర్‌కర్నూల్ జిల్లాలో పకడ్బందిగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక జెడ్పీ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటిరియల్ పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఉదయం ప్రిసైడింగ్ అధికారులకు ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ స్టేషన్లకు కేటాయించారు. అనంతరం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్ ద్వారా తుది విడత శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆయా పోలింగ్ స్టేషన్ల వారిగా పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 1822 ఉపాధ్యాయ ఓటర్లకు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 14 పోలింగ్ కేంద్రాలు, 6 రూట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 14 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లు, పోలీస్ సిబ్బందిని ఎంపిక చేసి విధులు కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 120 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని, సిబ్బందికి, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రత్యేక ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ బాక్స్‌లను హైదరాబాద్‌లోని రిసిప్షన్ సెంటర్‌కు చెరవేసి అప్పగించే విధంగా ఏర్పాట్లు పకడ్బందిగా చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లు ఎలాంటి ప్రలాభోలాకు గురి కాకుండా భయభ్రాంతులకు గురి కాకుండా తమ ఓటును నిర్భయంఆ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మనుచౌదరి, మోతిలాల్, ఆర్డీఓలు, మైక్రో అభ్యర్థులు, పీఓలు, ఎపీఓలు తదితరులు ఉన్నారు.

అబ్జర్వర్లకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

ఎన్నికల సామాగ్రిని తీసుకెళ్తున్న సిబ్బంది

బీజేపీ బరితెగింపు..

- ఎమ్మెల్సీ కవితపై బండి వ్యాఖ్యలు దుర్మార్గం
- దిగజారుడు రాజకీయాలు చేస్తున్న మోడీ ప్రభుత్వం
- దేశాన్ని దోచుకుంటున్న అదానీ మీద ఎంక్వైరీ ఎందుకు పెట్టరు..?
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 12,ప్రభాతవార్త : దేశంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయని కానీ ఇంత దుర్మార్గపు, బరితెగింపు పాలన ఎవరూ చేయలేదని కేంద్రంపై ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఫైర్ అయ్యారు. జడ్చర్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేసి విచారణ సంస్థలను కీలు బొమ్మలుగా మార్చుకొని ప్రభుత్వాలను కూలదోస్తూ రాజకీయ వ్యవస్థకు మచ్చ తెస్తున్నారని మండి పడ్డారని పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసు విషయంలో ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని పేర్కొన్నారు. లక్షల కోట్టు దోచుకుంటున్న అదానీపై ఎందుకు విచారణ చేపట్టరని ప్రశించారు. అదానీకి బీజేపీ ఎందుకు వెనకోస్తుందో తెలుపాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఎందుకు దోచిపెడుతుందో చెప్పాలన్నారు. దేశంలో ఇప్పటికే సుమారు 500ఈడీ కేసులు నమోదు అందులో ఒక్క బీజేపీ నేతపై కూడా లేదన్నారు. అదానీ చేసిన అప్పులతో దేశ ఆర్థిక వ్యవస్థనే దెబ్బతినే పరిస్థితి వచ్చిందన్నారు. నాలుగైదు ఏండ్లల్లో లక్షల కోట్లు సంపాదించి దేశం,ప్రపంచంలోనే నెంబర్ స్థాయికి ఎలా వెళ్లాడు..ఎలా జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు పంపించడంతో ఆమె సహకరిస్తూ విచారణకు హాజరైందన్నారు. బీజేపీ నీచపు రాజకీయాలు తగవన్నారు. జాతీయవాదం, హిందుత్వం పేరుతో దేశాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతారని, ఇప్పటికే వివిధ రాష్ట్ర నేతలతో చర్చలు జరుపుతున్న నేపథ్యంలో ఈడీ,సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతూ కేసులు పెట్టడం సరికాదన్నారు. బీజేపీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టే అన్నారు. అన్ని రాష్ట్రాల్లో లాగే తెలంగాణలో కూడా బెదిరింపులకు పాల్పడితే లొంగుతారని కేసులు పెడుతున్నారని, కేసీఆర్‌తో అంత ఈజీ కాదని చురకలు అంటించారు. సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మి, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, బీఆర్ఎస్ నేతలు రామ్మోహన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జడ్చర్లలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బీజేపీ టు బీఆర్ఎస్..!

అభివృద్ధికి ఆకర్షితులయ్యే చేరికలు:ఎమ్మెల్యే ఆల

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 12,ప్రభాతవార్త : తెలంగాణ సర్కార్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలకు ఆకర్షితులయ్యే బీఆర్ఎస్‌లో నిరతరంగా చేరుతున్నారని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. భూత్పూర్ మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మల్లేశ్, ఉపాధ్యాక్షుడు గంగాధర్‌తో సహా 20 నాయకులు ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈమేరకు అన్నాసాగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. తెలంగాణలో మత్స్యకారులకు మంచి రోజులు వచ్చాయన్నారు. గతంలో పట్టించుకున్న నాథుడే లేడని పేర్కొన్నారు. కులవృత్తులకు జీవం పోసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. చేపలను దిగుమతి చేసుకునే పరిస్థితి నుంచి నేడు విదేశాలకు సైతం ఎగుమతి చేసేలా మార్పులు చోటుచేసుకున్నాయంటే కేసీఆర్ పుణ్యమే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి,మున్సిపల్ చైర్మన్ బస్వరాజుగౌడ్,మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వనపర్తి ఫారెస్టులో ఏమి జరుగుతోంది..?

- అధికారుల నిర్లక్ష్యానికి తాగునీరు లేక అల్లాడుతున్న మూగజీవాలు..!
- నీరు పోయలేక ఎండిపోతున్న, ఎస్ఎమ్ఎమ్ పథకంలో నాటిన మొక్కలు..
- కంపా నిధుల వినియోగంలో అవినీతి జరిగినట్లు ఆరోపణలు..!
- ఫారెస్టులో కనిపించని జంతుసంరక్షణ పనులు..

చెత్త పేరుకుపోయి వృథాగా పడి ఉన్న మూగజీవాల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టి

ఫారెస్టులో ఎండిపోయిన ఎస్ఎమ్ఎమ్ పథకంలో నాటిన మొక్కలు

ఎస్ఎమ్ఎమ్ మొక్కల పెంపకం దగ్గర ఏర్పాటు చేసిన వివరాలు

కంపా నిధులకు సంబందించి ఫారెస్టులో ఏర్పాటు చేసిన బోర్డు

వనపర్తి ప్రతినిధి,మార్చి 12 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పరిధిలోని అటవీశాఖలో ఏం జరుగుతుందో ఎవరికి అంతుపట్టని పరిస్థితి ఈ శాఖ పనితీరు, అధికారుల నిర్లక్ష్యం పై సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అడవుల అభివృద్ధి పునరుద్దరణ అడవి జంతువుల పరిరక్షణకు అటవీశాఖ ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో అధికారులు తమ విధులను మరిచి అటు జంతువులను, ఇటు మొక్కలను నిర్లక్ష్యం చేయడం పై కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కంపా నిధుల వినియోగం ఆగమ్యగోచరంగా మారింది.(కంపన్‌సెటరీ, పారెస్టేషన్, ఫండ్ మేనేజ్‌మెంట్ అండ్ ప్లానింగ్ అథారిటీ) నిధుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది, కంపా స్కీంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2022-23 నిధులను ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపే ఖర్చు చేస్తేనే, 2023-24 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం మంజూరు చేస్తుంది.ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు కేవలం కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ కంపా నిధులను ఖర్చు చేయడంలో ఫారెస్టు అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. గత ఏడాది ఫిబ్రవరి లో అటవీశాఖ కు రిజర్వ్ పారెస్టు బ్లాకులను పునరుద్దరించేందుకు కంపా నిధులు కావాలంటూ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదికను అందజేసింది. ఆ ప్రతిపాదనల మేరకు కేంద్ర ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సరానికి కొంత నిధులను వనపరినత జిల్లాకు మంజూరు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం నిధుల కొరత కారాణంగా ఫారెస్టులో అభివృద్ధి జరగడంలేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. వాస్తవానికి కంపా నిధులతో అటవీ భూములు ఆక్రమణకు గురి కాకుండా రిజర్వ్ ఫారెస్టులో హద్దులను ఏర్పాటు చేయాలి తేమ, భూమి ప్రత్యేక కార్యక్రమంలో అటవీ పరిరక్షణ చర్యలు చేపట్టాలి. జంతు సంరక్షణ కోసం ప్లాంటేషన్ లు ఏర్పాటుకు కంపా నిధులు ఖర్చు చేయాలి ముఖ్యంగా అడవులు అగ్నికి ఆహుతి కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి, వన్య ప్రాణులకు, తాగునీటి ఎద్దడి రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. శాఖాహార జంతువులకు గ్రాసం కొరత లేకుండా ఉండేందుకు గడ్డి క్షేత్రాల ఏర్పాటుకు ఈ నిధులను ఖర్చు చేయాలి. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు ఎక్కడా కూడా ఆశించిన స్థాయిలో జరగలేదు, చెక్ డ్యామ్ లు, రాక్ ఫిల్ట్ డ్యామ్, ఊట కుంటల నిర్మానాలు పూర్తిగా నిలిచిపోయాయి. హద్దుల కోసం నిర్మించాల్సిన ప్రహరీలు ట్రెంచ్ ల తవ్వకాల పనులు గత ఏడాది నుంచే పూర్తిగా నిలిచిపోయినట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోని ఎస్ఎమ్ఎమ్ విదానంలో మొక్కల పెంపకానికి సంబందించి జిల్లాలోని ఎకోపార్కులో 2022-23 సంవత్సరానికి సంబందించి ఆర్ఎఫ్ బ్లాకులో కొన్ని వేల మొక్కలను గత వర్షాకాలంలో అధికారులు నాటించారు. ఇందులో వేప, రావి, మర్రి, మేడిచ ఇరికి, తౌషి, సీమచింత, ఉసిరి, మారేడు, వెలగ, నెమలినార, సంద్ర, నేరేడు, వెదురు, చింత, జిట్టెరేగి, నారవేప మొదలగు మొక్కలను నాటారు. కానీ వేసవి కాలం వచ్చి ఎండలు విపరీతంగా ఉన్నప్పటికీ కూడా ఎస్ఎమ్ఎమ్ మొక్కలను కాపాడడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి, ఇక అడవి జీవరాశులను కాపాడేందుకు ఫారెస్టులో ఏర్పాటు చేసిన నీటి తొట్లకు రెగులర్ గా నీటిని సరఫరా చేయాలి, వాటి వల్ల మూగజీవరాశులు ఎండకాలంలో తిండి దొరకకపోయిన కీనసం దాహం తీర్చేకునేందుకు నీరు కల్పిస్తూ ఏర్పాటు చేసిన తొట్లల్లో చెత్త పేరుకుపోయి వృదాగా పడి ఉన్నాయి. ఎకో పార్కు ఆనుకోని ఉన్న ఫారెస్టులో పెద్దఎత్తున జింకలు, నెమళ్లు, ఇతర జంతువులు ఉన్నాయి. మూగ జంతువులకు తాగునీరు లేక అల్లాడుతూ చనిపోయే పరిస్థితి ఉంది. ఇక మొక్కలకు జనవరి నుండి ఇప్పటి వరకు కనీసం ఒక విడత కూడా నీరు లేకపోవడంతో వేల సంఖ్యలో మొక్కలు ఎండిపోతున్నాయి. జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించి కంపా నిదులను సరైన రీతిలో నిబంధన మేరకు ఉపయోగించకపోతే వనపర్తి ఫారెస్టు పరిధిలోని అటవీ, జంతువులు పెద్దఎత్తున నష్టపోయే ప్రమాదం ఉంది. పాలకులు, అధికారుల పనితీరుపై దృష్టి సారించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి..

వనపర్తి టౌన్,మార్చి 12 ప్రభాతవార్త: మహిళా లోకాన్ని కించపరిచే విధంగా ఎమ్మెల్సీ కవిత ను అసభ్యపదాలతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మహాళలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని పెద్దఎత్తున మహిళ లతో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, మార్కెట్ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ మహిళలను తల్లిగా, చెల్లిగా, అక్కగా చూడవలసిన సమాజంలో నీవు అసభ్య పదాలతో మాట్లాడిన మాటలు వాపస్ తీసుకోని మహిళలకు,కవితమ్మకు క్షమాపణ చెప్పాలని లేదంటే మహిళలు నీపై తిరుగుబాటు చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు ఉంగ్లం అలేఖ్యతిరుమల్ ఖైరన్, జంపన్న, ఉదరీ గోపాల్. ప్రేమ్‌నాథ్, నాగన్న, బండార్ కృష్ణ, బాష నాయక్, నక్క రాములు, కోళ్ల వెంకటేష్, విజయ్ కుమార్, జాత్రు నాయక్,గంధం పరంజ్యోతి,ఆవుల రమేష్, నీలస్వామి,ఉంగ్లంతిరుమల్, బోయెట్ గిరి. మధులత, ప్రమీల, సుజాత, సాయిలీల, కవిత, కొమ్ము లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి డా.జి.చిన్నారెడ్డి సమక్షంలో చేరికలు..

వనపర్తి టౌన్,మార్చి 12 ప్రభాతవార్త: పెద్దమందడి మండలం అనకైపల్లి గ్రామపంచాయితీ గొరాయికుంట తండాకి చెందిన జిల్లా ఎస్టీ సెల్ నాయకులు బీక్యా నాయక్ ఆ ధ్వర్యంలో వార్డు మెంబర్ విజయ్ నా యక్ నాయకత్వాన 12మంది మాజీ మంత్రి, ఏఐసీసీ రాష్ట్ర కార్యదర్శి, టీపీస సీ క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ డా.జి. చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బీ క్యా నాయక్ మాట్లాడుతూ మార్పు కాం గ్రెస్ తోనే సాధ్యమని, రాబోయేది కాంగ్రెస్ పార్టీ నే అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అందరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరె రాములు, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ బొంబాయి మణ్యంకొండ, వనపర్తి జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు రోహిత్, గోపాల్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి జి.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వనపర్తి పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, దిలీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

డా.బీ.ఆర్.అంబేద్కర్ చిత్రాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలి...

వనపర్తి టౌన్,మార్చి 12 ప్రభాతవార్త: కొత్త నోట్లు, కాయిన్స్ పై డా.బీ.ఆర్.అంబేద్కర్ చిత్రించాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్య క్షుడు గంధం సుమన్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం హైదాబాద్ లోని ధ ర్నా చౌక్ , ఇంద్ర పార్కు దగ్గర ఆయన దీక్ష చేశారు. సందర్భంగా ఆయన మా ట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ చిత్రాన్ని భారత కరె న్సీ నోట్లు, కాయిన్స్ పై ఆయన చిత్రా న్ని ముద్రించాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలు అంబేద్కర్ పై గౌరవం ఉంటే ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయాలని, అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ లో ఆమోదముద్ర వేయా లని ఆర్బీఐ అధికారులకు ఆదేశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబా ద్ అధ్యక్షుడు బండి అజయ్, ఎస్.సామెల్, సి.డబ్బా రాజు, గుల్ల నవీన్ కుమార్, ఎన్.రాజు, వెంకటస్వామి, నరసింహ, తదితరులు పాల్గొని దీక్ష కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు.

జిల్లా తైక్వాండో ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బెల్టు పరీక్షలు..

వనపర్తి టౌన్,మార్చి 12 ప్రభాతవార్త: వనపర్తి మండలం చిట్యాల గ్రామంలో వనపర్తి జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బెల్టు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు ముఖ్య అతిథిగా ఉపసర్పంచ్ నరసింహ, ఉన్నత పాఠశాల చైర్మెన్ సాయిబాబ, ప్రాథమిక పాఠశాల చైర్మెన్ శివ కుమార్, చిట్యాల బీఆర్ఎస్ యూత్ లీడర్ గద్వాల సురేష్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ రవీందర్, బీఎస్పీ లీడర్ రమేష్ లు పాల్గొన్నారు. ఈ బెల్టు పరీక్షను వనపర్తి జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గ్రాండ్ మాస్టర్ జి.ప్రభాకర్ గౌడ్, ప్రెసిడెంట్ జి.స్వామి, ట్రెజరర్ కె.వెంకటేష్ హాజరయ్యారు. మాస్టర్ జి.ప్రభాకర్ గౌడ్ బెల్టు పరీక్షలను తీసుకున్నారు. ఇందులో రెడ్ వన్ 3, బ్లూ వన్ 2, బ్లూ బెల్టు 2, గ్రీన్ బెల్టు 7, ఎల్లో బెల్టు 20 లు సాధించారు. పిల్లలు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి బెల్టులు సాధించారని మాస్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల కోచ్ శివకృష్ణ, జాయింట్ సెక్రటరీ ఎ.మహేష్, రోహిత్, మనోహర్, జ్ఞానేశ్వర్, లక్ష్మణ్, పరుశురాం, కిషన్, మధు, దీక్షిత్ లు పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యన్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

వెల్దండ, మార్చి 12 ప్రభాతవార్త:పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హత్ సే హత్ జోడో కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్, తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డిలతో కలిసి అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నయావంచన పాలనను అందిస్తున్నారని, ఈ పార్టీలకు రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి గద్దె దింపుదామని పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజా సంపదను లూటీ చేస్తూ సంపన్నులకు కట్టబెడుతూ పరోక్షంగా ఆర్థిక దోపిడిలతో కుటుంబ, మత పరమైన పాలన కొసాగిస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, నాయకులు గోపాల్‌నాయక్, డి.వెంకటయ్య, శ్రీశైలంతో పాటు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

యువజన సమ్మేళనంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ

కోయిల్‌కొండ, మార్చి 12 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పలు రకాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి గడపకు చేరే విధంగా యువత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణ సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు లక్కి లక్ష్మినారాయణగౌడ్ అధ్యక్షతన మండల బిఆర్ఎస్ పార్టీ యువజన సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో యువత భాగస్వాములై ముందుకు సాగాలన్నారు. పార్టీకి యువతే చాలా కీలకమన్నారు. మండలంలోని అన్ని గ్రామీణ ప్రాంతాల లో యువతను పార్టీ కార్యక్రమాలలో భాగస్వాములు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజల్లోకి యువత చొచ్చుకుని వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించాల్సిన అవసరం యువత పైనే ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ యువతకు అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల యువజన విభాగం నాయకుడు రామకృష్ణ, హరీష్, మండలంలోని వివిధ గ్రామాల తరలివచ్చిన యువకులు పాల్గొన్నారు.

మనిషిని మనిషిగా సమానత్వ భావంతో చూడాలి...

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను కొనసాగిద్దాం... ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ చేస్తున్న దృశ్యం

విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి

సోషల్ మీడియా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 12 ప్రభాతవార్త:మనిషిని మనిషి గా సమానత్వ భావంతో చూడాలన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణను డిల్లీ ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ మందా జగన్నాథ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్, జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి, డీసీసీబీ డైరెక్కర్ జక్కా రఘునందన్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైన దేశంలో ఇంకా పలు చోట్ల అసమానత్వం కనబడుతోందని, వ్యతాసాలు లేని సమాజాన్ని, మనిషిని మనిషిగా చూడాలనే సదాశయంతో మంచి గొప్ప సందేశమిచ్చిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఇప్పటి తరం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల ద్వారా పైకి వచ్చిన వారు బడుగు, బలహీన వర్గాల్లో ఉన్న పేదలు, నిరుపేదలను పైకి తీసుకొచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన గొప్ప వ్యక్తి, దేశానికి ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు.దళిత అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని, ఆయన పోరాట పటిమను నేటి యువత స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం సోషల్ మీడియా కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు..

మార్షల్ ఆర్ట్స్‌కు పూర్తి సహకారం అందిస్తాం..

- నేను 100చాంపియన్‌షిప్ పోటీలకు హాజరయ్యా..- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 12,ప్రభాతవార్త : మార్షల్ ఆర్ట్స్ కు పూర్తి సహకారం అందిస్తామని, పిల్లల్లో కూడా ధైర్యం వస్తుం దని, ముఖ్యంగా నేటి సమాజంలో ఆడ పిల్లలకు ఎంతో ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం కరాటే ఫెడరేషన్ ఆఫ్ షొటోకాన్ ఆధ్వర్యంలో జడ్చర్ల మండల కేంద్రం లోని గౌడ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను దాదాపు 100 కరాటే చాంపిన్‌షిప్ పోటీలకు హాజరైనట్లు గుర్తుచేశారు. మా ర్షల్ ఆర్ట్స్‌కు తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కవిడ్ తర్వాత మొదటిసారిగా జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కరాటే మాస్టర్లకు ప్రభుత్వం నుంచి సహాయసహకారాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. తాను పాఠశాల స్థాయిలో బ్రౌన్ బెల్టు సాధించినట్లు గుర్తుచేశారు. జడ్చర్ల దినాదినాభివృద్ధి చెందుతుందని, రానున్న రోజుల్లో మరిన్ని విద్యా,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడ్తాయన్నారు. అనంతరం జిల్లాస్థాయి విజేతలకు బెల్టులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మిరవీందర్,జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నె గోవర్ధన్‌రెడ్డి,వైస్ చైర్మన్ దానిష్, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్‌గౌడ్,నందకిషోర్,లత, నేతలు రామ్మోహన్,పిట్టల మురళి,జీనుగురాల సత్యం, సతీష్, కరాటే ఫెడరేష్ డైరెక్టర్ గణేశ్, నిర్వాహకులు పాల్గొన్నారు.

బెల్టులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మన్యంకొండలో తిరుచ్చిసేవపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు..

- అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం

దేవరకద్ర,మార్చి 12 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యం కొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వా మివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరే గించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమా న్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదే విభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలు తురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసు కెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

స్వామివారికి మహామంగళహారతి ఇస్తున్న అళహరి మధుసూధన్‌కుమార్

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో 14 రకాల వస్తువులను పంపిణీ చేయండి

పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.కాశినాథ్

మక్తల్,మార్చి 12 ప్రభాతవార్త : పేద ప్రజలకు నిత్యావసర సరుకులు ప్రజా పంపణీ ద్వారా (రేషన్ షాపుల ద్వారా) 14 రకాల సరుకులు ఉచితంగా అందజేయాలని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్ అధ్యక్షతన జరిగిన పివైఎల్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె. కాశీనాథ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్లకు రాయితీలు ఇస్తూ, ప్రజలను పన్నుల భారం మోపుతున్నారని వారు అన్నారు. రాష్ట్రంలో 17 వేల రేషన్ షాపుల ద్వారా కేంద్ర ప్రభుత్వం బియ్యం మాత్రమే 5 కేజాల వరకు పంపిణీ చేసి, రాష్ట్ర ప్రభుత్వం కూడా 5 కేజీలు కలిపి మొత్తం 10 కేజీలు, అది కూడా సన్నబియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు వంటనూనె, కందిపప్పు, పెసరపప్పు, గోధుమపిండి, పంచదార, టీపొడి, ఉప్పు, పసుపు, కారం, చింతపండు, పల్లీలు, సబ్బులు,వంటగ్యాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి, సబ్సిడి కూడా ఎత్తేస్తున్నారని, ఇది కార్పోరేట్ల అనుకూల నిర్ణయమేనని అన్నారు. ప్రజలను నిలువుదోపిడి చేసి, కార్పోరేట్లకు దోచిపెట్టడం సరికాదని అన్నారు. ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, లేని ఎడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్, జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు, జిల్లా సహాయ కార్యదర్శి సలీం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇస్మాయిల్, కొండప్ప, అంజిలప్ప, రవి, హనుమంతు, కృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు

ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా.. బండిసంజయ్ దగ్ధం చేసిన టిఆర్ఎస్ నాయకులు

పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

మక్తల్,మార్చి 12 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసి మహిళలు అనే గౌరవం లేకుండా మాట్లాడుతున్న బండి సంజయ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని లేనిఎడల రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మక్తల్ పట్టణం జాతీయ రహదారిపై ధర్నాచేసి నినాదాలు చేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మక్తల్ పోలీస్ స్టేషన్‌లో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్‌పై తగిన చర్య తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి సాధించుకున్న రాష్ట్రంలో కనీసం మహిళలకు స్వేచ్ఛ లేదని మహిళా దినోత్సవం సందర్భంగా ఒక మహిళకు నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సబబని నాయకులు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న బిజెపి నాయకులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ మాజీ మార్కెట్ మాజీ ఛైర్మన్ నరసింహగౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, కావలి ఆంజనేయులు, వార్డు కౌన్సిలర్ శ్వేత, టిఆర్ఎస్ ప్రతినిధి రామలింగంతో పాటు కావలి తాయప్పతో పాటు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పుట్టిన రోజు వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

నవాబ్‌పేట,మార్చి 12 ప్రభాతవార్త : మండల కేంద్రంలో టిఆర్ఎస్ కార్యకర్త పాప పుట్టిన రోజు వేడుకకు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హా జరయ్యారు. ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ నాయకులు చించోడు అ భిమన్యురెడ్డి,జడ్పీటిసి రవిందర్‌రెడ్డి,సింగిల్‌విండో ఛైర్మన్ నర్సింలు, ఎంపిపి అనంతయ్య,మార్కెట్ కమిటి ఛైర్మన్ లక్ష్మయ్య, వైస్ ఛైర్మన్ విస్లావత్ చందర్‌నాయక్, వైస్ ఎంపిపి సంతోష్‌రెడ్డి, రైతుబంధు సంఘం అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, నవాబ్‌పేట సర్పంచ్ గోపాల్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ, మార్చి 12 ప్రభాతవార్త:వెల్దండ మండల పరిధిలోని కేస్లీ తాండకు చెందిన దేశ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందిం చారు. ఇటీవల హత్యకు గురై మృతి చెందిన పవన్ కుటుంబ సభ్య లను పరామర్శించి భరోసానిచ్చారు. బాధితుల కుటుంబాలకు అండ గా నిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌నాయక్, శ్రీను నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

యువకులను క్రీడల పట్ల ప్రోత్సహించాలి..

వనపర్తి టౌన్,మార్చి 12 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ యువకులకు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మాధవరావు సునీల్ వాల్మీకి క్రికెట్ బ్యాట్ లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులను క్రీడల పట్ల ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వారికోసం ప్రత్యేకంగా గాంధీనగర్ లోని వాటర్ ట్యాంక్ వద్ద స్థలాన్ని క్రీడా మైదానంగా తీర్చిదిద్ది, దానిలో భాగంగా యువకుల కోసం క్రికెట్ బ్యాట్లని ప్రధానం చేసి ప్రోత్సహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వంశీ సాగర్, గంగాధర్, కుమార్, గౌస్, ఇబ్రహీం, రాంప్రసాద్, రమేష్, రాజేష్, మాసుమ్, అశోక్, గోపి, శివ, మహేష్, అక్రమ్ లు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి రూ.11వేల విరాళం

వెల్దండ, మార్చి 12 ప్రభాతవార్త:వెల్దండ మండలం రాఘాయిపల్లి గ్రామంలో నూతనంగా ని ర్మించిన పోచమ్మ ఆలయాభి వృద్ధికి కాంగ్రెస్ పార్టీ నాయ కులు రామావత్ గోపాల్‌నా యక్ రూ.11వేల విరాళా న్ని ఎంపీటీసీ మోతిలాల్‌నాయ క్‌తో కలిసి నిర్వహణ కమిటీ సభ్యులకు అందించారు. కా ర్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములునాయక్, నాయకులు బుచ్చిరెడ్డి, మెండె బాలయ్య, శవ్వ నర్సింహ్మతో పాటు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కల్వకుర్తి, మార్చి 12 ప్రభాతవార్త:కల్వకుర్తి మండలం తాండ్ర గ్రా మానికి చెందిన విష్టుకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకా రంతో మంజూరైన రూ.18వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బీఆర్ఎ స్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి సురేందర్‌రెడ్డి ఆదివారం అందించా రు. ఎమ్మెల్సీ సహకారంతో సీఎం రిలీఫ్ మంజూరు కావడంతో బాధి త కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో నాయకులు అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, కిష్టయ్య, విజయ్, బాల కృష్ణ,వెంకటయ్య,కిష్టయ్య,విజయ్,బాలకృష్ణ,వెంకటయ్య, కిష్టయ్య, కృష్ణయ్య,చంద్రయ్య,లింగయ్య,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ రక్షణకై ఛలో హైదరాబాద్..

వీపనగండ్ల,మార్చి 12 ప్రభాతవార్త: రాజ్యాంగ రక్షణకై ఛలో హైదరబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీపన గండ్ల మండల కేంద్రంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు శరత్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాజ్యాంగ ప్రభుత్వ రంగాల ను రక్షించుకోవడానికి అదే విధంగా రిజర్వేషన్ లను రక్షించుకోవడానికి కేవీపీఎస్ జాతీయ సంఘమైన డీఎస్ఎంఎం జాతీయ సంఘం పిలుపుమేరకు ఈనెల 14వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగాలను, రిజర్వేషన్లు రక్షించుకోవడానికి మండలంలోని యువతి, యువకులు ప్రజలు, పెద్దఎత్తున హైదరాబాద్ లోని ఇంద్రపార్క్ దగ్గర ధర్నాలో పాల్గొనాలని ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి.మురళిధర్ పాల్గొన్నారు.

నవ్య ధైర్యం మహిళా ప్రజా ప్రతినిధులకు స్ఫూర్తి కావాలి..

వనపర్తి టౌన్,మార్చి 12 ప్రభాతవార్త: జనగామ జిల్లా ధర్మ సాగర్ మండలం జానకిపురం గ్రామ సర్పంచ్ నవ్య ధైర్యం మహిళా ప్ర జా ప్రతినిధులకు స్ఫూరినకావా ల ని భారత జాతీయ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి.కళావతమ్మ ప్రశం సించారు. ఆదివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ వాంచ తీర్చాలని వేధించి, ఒత్తిడి తెచ్చిన ఎమ్మెల్యేతో క్షమాపణ చెప్పిం చడమే కాకుండా గ్రామ అభివృద్ధికి రూ.25ల క్షలు సాధించారని అన్నారు. జరిగి న అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కో వడం వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపీ బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. క్షమాపణ చెప్పకుంటే చట్టపరంగా చర్య తీసుకోమన్నారు. మహిళలను బీజేపీ గొప్పగా గౌరవిస్తుందంటూనే ఈ అనుచిత వ్యాఖ్యలు ఏంటని ఆమె ప్రశ్నించింది. అధికార పార్టీలోనూ మహిళలు మహిళా ప్రజా ప్రతినిధులను అవమానించి చులకనే చేస్తున్నట్లు నవ్య ఉందంతం బయటకొచ్చిందరి అన్నారు.

మతోన్మాదం పేరుతో దేశాన్ని నాశనం చేస్తుంది..

వనపర్తి టౌన్,మార్చి 12 ప్రభాతవార్త: మతోన్మాదం పేరుతో దేశాన్ని చిచ్చుపెట్టి దేశాన్ని నాశనం చేస్తుంది తప్ప పేద ప్రజలకు మహిళలకు, కార్మికులకు చేసింది ఏమీ లేదని అన్నారు. ప్రభుత్వాలపై పోరాటం చేయడానికి సిద్ధం కావాలని ఐద్వా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ,జ్యోతి, ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి, రాణి, రేణుక, ఆకాశవాణి, చిట్టెమ్మ, కవిత, మంజుల, గాయిత్రి, గంధం లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

సినీయర్ జర్నలిస్టు శేఖర్‌రెడ్డి ఆకస్మిక మృతి

తెల్కపల్లి,మార్చి 12 ప్రభాతవార్త : మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చిలుక శేఖంరెడ్డి (45) తెల్కపల్లి గ్రామంలోని త న స్వగృహంలో ఆదివారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందినట్లు కు టుంబ సభ్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న జిల్లా మండల పాత్రికే య సోదరులు, ప్రజా ప్రతినిధులు, గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యు లు ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అ నంతరం మండల జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో నెహ్రూ చౌరస్తాలో శేఖ ర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ పాత్రికేయుని మృతితో మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా మండల పాత్రికేయ సోదరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

మద్దూరు,మార్చి 12 ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అసభ్యంగా మాట్లాడిన తీరు ను ఖండిస్తూ మండలంలోని బిఆర్ ఎస్ కార్యకర్తలు ఆదివారం కొత్తపల్లి లో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున రోడ్డుపై ధర్నా చేపట్టారు. అనంతరం బండి సంజయ్ దిష్టిబొ మ్మను దగ్ధం చేశారు. తర్వాత రైతు సమన్వయ కమిటి అధ్యక్షుడు మధు సూదన్‌రెడ్డి మాట్లాడుతూ బండి సం జయ్ మాట్లాడిన తీరు సమంజసం కాదు, బండి సంజయ్‌కి కూడా ఆడపడుచులు ఉన్నారు. వాళ్లని అదేవిధంగా మాట్లాడతారని ప్రశ్నించారు. ఈ విషయంపై రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రామ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటయ్యగౌడ్, అల్లిపురం శ్రీనివాస్, బాలుయాదవ్, వివిధ గ్రామాల నాయకులు, బిఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్

ధరూర్,మార్చి 12 ప్రభాతవార్త : మండల కేంద్రంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఈనెల 17న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ గట్టు మండలంలోని బోయలగూడెం నుంచి ప్రారంభించే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర గోడ పత్రికలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల కార్యాలయంలోని మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 17న ప్రారంభించబోయే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ, నడిగడ్డ ప్రజలను చైతన్యం చేస్తూ, రాబోయే రోజుల్లో బహుజన రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా 21 రోజులు దాదాపు 400 కి.మీ.కు పైగా 114 గ్రామాలలో నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర కొనసాగుతుందని ఈ పాదయాత్రలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పేద వర్గాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు జమ్మన్న,మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శాంతన్న, ధరూర్ కృష్ణ, రాజు, రామాంజనేయులు, గోపాల్, కృష్ణ, పైటాల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ -ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కాంచీపురం మహారాణి వస్త్ర దుకాణ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ, పలువురు నాయకులు

కల్వకుర్తి, మార్చి 12 ప్రభాతవార్త:ప్రమాదవశాత్తు గాయపడిన క్షతగాత్రులకు, అనారోగ్య భారిన పడి చికిత్సలు చేయించుకోలేని అభాగ్యులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్‌ఓసీలను అందించి అభాగ్యులకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన పెద్దమ్మకు మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి మహిళలకు, రైతులకు, క్షతగాత్రులను ఆదుకునేందుకు ఆర్థిక సహాయంతో పాటు సదుపాయాలను కల్పించి వారి కుటుంబానికి భరోసా కల్పిస్తోందని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంచీపురం మహారాణి వస్త్ర దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ నాయకులు బృంగి ఆనంద్‌కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, దుకాణ నిర్వాహకులతో కలిసి ఎమ్మెల్సీ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

రాజకీయాల నుంచి బండి సంజయ్‌ని వెంటనే భర్తరఫ్ చేయాలి..

-ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు -బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, మార్చి 12 ప్రభాతవార్త:తెలంగాణ ఆడబిడ్డ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌ని తెలంగాణ బీజేపీ నుంచి భర్తరఫ్ చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శనివారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల పట్ల గౌరవం లేని, రాజకీయ విలువలు లేని బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండటం దురదృష్టకరమన్నారు. ఉద్యమ నేత బిడ్డగా తండ్రి అడుగు జాడల్లో నడిచి తెలంగాణ సాంస్కృతిని ప్రపంచానికి చాటి తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన ఎమ్మెల్సీ కవితను అమానుషంగా మాట్లాడటం సరైంది కాదన్నారు. దేశాన్ని దోచుకున్న దొంగలను ప్రధాని మోడీ పక్కన పెట్టుకొని ప్రతిపక్షాలపై ఈడీ, సిబీఐలతో తెలంగాణ బిడ్డలను భయపెట్టాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ మెడలు వంచే రోజు పాతాళానికి పంపే రోజులు దగ్గరకు వచ్చాయన్నారు. ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గవర్నర్ ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. బండి సంజయ్ వెంటనే భేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

దళిత వ్యతిరేక ఆర్థిక విధానాలకు ఈనెల 14న నిరసనను విజయవంతం చేయండి..

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ

వనపర్తి,మార్చి 12 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా స్థాయి వర్క్‌షాప్ స్థానిక సీఐటీయు కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంధం భగత్ అధ్యక్షతన జరిగింది. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దళిత వ్యతిరేక సామాజిక ఆర్థిక విధానాలకు నిరసనగా ఈనెల 14వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. వచ్చే నెల మహనీయుల జయంతుల మాసంలో భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై జిల్లా వ్యాప్తంగా పూలే, అంబేద్కర్, సందేశ్ బైక్ యాత్రలు, రక్తదానం, సేవా కార్యక్రమాలు, జాతరలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం, మనుస్మృతి ప్రమాదకరం గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వెంకటరాములు, జిల్లా ఉపాధ్యక్షులు గంధం గట్టన్న, సహాయ కార్యదర్శి రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు బీసన్న, భక్తరాజు, నరసింహ, మల్లేష్, శరత్, నారాయణ, శివ, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

రాజావలి దర్గా అభివృద్ధికి నా వంతుగా సహకరిస్తా..

ఆల్ ఇండియా కృష్ణ, మహేష్ సంఘం అధ్యక్షులు ఖాదర్‌ఘోరీ

సన్మానిస్తున్న రాజావలి దర్గా కమిటీ సభ్యులు

అమరచింత,మార్చి 12 ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్ కేంద్రంలో వెలసిన రాజావలి దర్గా అభివృద్ధికి నా వంతుగా సహకరిస్తానని ఆల్ ఇండియా కృష్ణ, మహేష్‌బాబు సంఘం అధ్యక్షులు ఖాదర్ ఘోరీ అన్నారు. అమరచింత పట్టణంలో జరుగుతున్న 2412వ రాజావలి ఉర్సు ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే రాజావలి దర్గా కు చాదర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాల కర్యక్రమానికి ఆదివారం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, పీసీసీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్, మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆయూబ్‌ఖాన్ దర్గాలో ప్రార్థనలు చేశారు. కులమతాలకు అతీతంగా జరుగుతున్న రాజావలి ఉర్సు ఉత్సవాలు ఆనంగా జరుపుకోవాలని పలువురు కోరారు. అలాగే రాజావలి దర్గా కమిటీ ఆధ్వర్యంలో నాయకులను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రఫి, కాజ, నిస్సార్, ఖదీర్, కాశీం, పాష తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ జనరంజక పాలనకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయి..

సాగునీరు, తాగునీరు, కరెంటు, వైద్యం, ఉపాధి రంగాలు దేశానికే ఆదర్శం..

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..

కాంగ్రెస్, బీఎస్పీ కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిక..

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన చెన్నారం కాంగ్రెస్, బీఎస్పీ కార్యకర్తలు



బీఆర్ఎస్ లో చేరుతున్న శత్రు నాయక్

వనపర్తి ప్రతినిధి,మార్చి 12 ప్రభాతవార్త: ఉద్యమనేత సీఎం కేసీఆర్ జనరంజక పాలనకు ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలంగాణ లో సాగు నీరు, తాగు నీరు, కరెంటు, వైద్యం ఉపాధి రంగాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రేవల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ కార్యకర్తలు బీఆర్ఎస్ లో మంత్రి సమక్షంలో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ బీఆర్ఎస్ తోనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందని, ఏళ్లలో తెలంగాణ గ్రామాల స్వరూపం పూర్తిగా మారిందని మన ఊరు మన బడి కార్యక్రమంతో విద్యా రంగం రూపురేఖలు మారాయని, కళ్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్లు కేసీఆర్ కిట్, అమ్మ ఒడి, న్యూట్రిషన్ కిట్, సంక్షేమ పథకాలు దేశానికే ఒక దిక్సూచిగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తం తెలంగాణ అభివృద్ధి వైపు చూస్తుందని తెలంగాణలో బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని మంత్రి పేర్కొన్నారు. వీరితో పాటు వనపర్తి మండలం పెద్దగూడెం తాండాకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు శత్రు నాయక్ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ చేరారు.

రైతులకు అన్నదానం..

కల్వకుర్తి,మార్చి12 ప్రభాతవార్త:అన్నదానం మహాదానమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో రైతులకు అన్నదానం చేశారు. లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా మార్కెట్‌కు వచ్చిన రైతుల ఆకలి తీర్చేందుకు కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు. మార్కెట్‌కు వచ్చిన 450 మంది రైతులకు అన్నదానం చేశామని శ్రీధర్ పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని గోళి శ్రీనివాస రెడ్డి సమకూర్చారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు దుగ్గి వెంకటేష్, కల్వ హరికృష్ణ, గుబ్బ కిషన్, శ్రీనివాస్, తర్నికల్ శ్రీనివాస్, కల్వ మనోహర్, రాఘవేందర్ తదితరలు ఉన్నారు.

బాధితురాలికి ఆర్థిక సహాయం...

కల్వకుర్తి, మార్చి 12 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణానికి చెందిన రఏ కా సుల్తానా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు రఫీ కా సుల్తానాను ఆసుపత్రిలో పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

రైతుభీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే..

కెటిదొడ్డి,మార్చి 12 ప్రభాతవార్త : ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని మల్లాపురం గ్రామానికి చెందిన బజారమ్మ మరణించారు. వారి కుటుంబ సభ్యులకు, భర్త కురువ లక్ష్మయ్యకు ప్రభుత్వం తరపున ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఆపద సమయంలో మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి తిమ్మప్ప, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింహులు, రవి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకలలో ఎమ్మెల్యే

కెటిదొడ్డి,మార్చి 12 ప్రభాతవార్త : ఆదివారం రాయచూరు జిల్లా కుక్కనూరు గ్రామంలో గద్వాల మండలం, కెటిదొడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో జడ్పీటిసి రాజశేఖర్ నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యేతో పాటు కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్, జడ్పీటిసి ప్రభాకర్‌రెడ్డి, గట్టు మండల ఎంపిపి విజయ్‌కుమార్, కెటిదొడ్డి మండల పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, బిఆర్ఎస్ పార్టీ నాయ కులు, నవీన్‌కుమార్, సత్యరెడ్డి, గద్వాల తిమ్మప్ప, రంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు..

ఇవ్వాలని కలెక్టరేట్ ముందు వంటావార్పు

మాట్లాడుతున్న నల్లవెల్లి కురుమూర్తి, వెంకటేష్‌లు

గండీడ్,మార్చి 12 ప్రభాతవార్త : ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో మహ్మదాబాద్, గండీడ్ మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్మికులను సందర్శించి, వారి సమస్యలను తెలుసుకుని వారికి రావాల్సిన పెండింగ్ జీతాల గురించి వివరించారు. సోమవారం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు హాజరు కావాలని కోరుతూ రెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో కార్మికులతో కలిసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, ఎం. వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ నాలుగు నుంచి ఆరు నెలలుగా జీతాలు బకాయి ఉన్నాయని చాలా గ్రామ పంచాయతీలోని డ్రెస్సులు కూడా ఇవ్వలేదని గుర్తింపు కార్డులు, 10 లక్షల తపాలా భీమా, ఈశ్రమ్ కార్డులు, హెల్త్ కార్డులు చేయించాలని డిపిఓ నుంచి స్పష్టమైన ఆదేశాలున్న సర్పంచ్‌లు సెక్రెటరీలు పట్టించుకోవడం లేదని వారాంతపు సెలవులు కూడా అమలు చేయడం లేదని, చావులకు, పేరంటాలకు అత్యవసర సెలవులు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. తక్షణమే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని, గ్రామాలకు సర్పంచ్‌లు అభివృద్ధి కోసం ఖర్చు చేసిన నిధులకు గ్రాంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే వంటావార్పు కార్యక్రమాలకు మహ్మదాబాద్, గండీడ్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులందరు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ఇందులో ఆంజనేయులు,కేశవులు, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రతివ్యక్తి సహకార గుణం పెంపొందించుకోవాలి..

వైభవంగా ఎల్లమ్మతల్లి ఉత్సవాలు..ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

తెల్కపల్లి,మార్చి 12 ప్రభాతవార్త : ప్రతివ్యక్తి సహకార సేవా గుణాలను పెంపొందించుకోవాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మత్స్యకారుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ తల్లి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తోటి వారికి సహాయపడుతూ కలిసిమెలిసి ఐకమత్యంగా ఉండాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి కొమ్ముమధు, ఉపసర్పంచ్ కృష్ణయ్య, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ ఎం. యాదయ్య, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, నాయకులు బి. నరసింహా, బాలయ్య, బి. సత్యనారాయణ, మల్లేష్, స్వామి, సొంటె శ్రీను, బంధువులు, కుల సంఘం కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

147 మందితో బందోబస్తు..

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 12,ప్రభాతవార్త : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 12 రూట్లుగా విభజించి బందోబస్తు చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబా ద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 12రూట్లు, 5స్ట్రైకింగ్ ఫోర్సులు,ఒక స్పెషల్ ఫోర్స్‌తో కలిపి 147 మంది సిబ్బంది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీఎస్పీ మహేశ్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సోమవారం మహబూబ్‌నగర్ టౌన్, జడ్చర్ల టౌన్ ,బాలానగర్‌లోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ తనిఖీ చేశారు.

ధ్యానం ద్వారా జబ్బులు నయం!

అలంపూర్,మార్చి 12 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం బొంకూర్ గ్రామంలో బిపి, షుగర్, గుండె జబ్బులతో పాటు ఎలాంటి వ్యాధులైనా ధ్యానం ద్వారా తగ్గుతాయని పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి, ధ్యాన ప్రచారకర్త సంగు వెంకటేశ్వర్లు అన్నారు. నిత్య జీవితంలో ఒకగంట ధ్యానం చేయడం అలవర్చుకుని ఆరోగ్యమైన జీవితాన్ని పొందవచ్చునని వారన్నారు. ఆదివారం మండలంలోని బొంకూర్, మెన్నిపాడు, కలుగొట్ల గ్రామాలలో ప్రజలకు ధ్యానంపై అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో ఎదుర్కొనే అనేక ఒత్తిడుల నుంచి బయటపడవచ్చని వారన్నారు. శ్వాసమీద ధ్యాస అనే ధ్యానం తలనొప్పి నుంచి క్యాన్సర్ వరకు ఉండే జబ్బులను నయం చేస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు రాజమోహన్, అమ్మపల్లి బాలకృష్ణరెడ్డి, గుండం తిరుపతయ్య, సంగు వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, శైలజ, స్వప్న, శోభిత తదితరులు పాల్గొన్నారు.

తొగట వీరక్షత్రియుల అభివృద్ధికి పాటుపడతా..

జిల్లా అధ్యక్షులు చింత శంకర్

మక్తల్,మార్చి 12 ప్రభాతవార్త : స్థానిక బ్రాహ్మణవాడి చౌడేశ్వరి మందిర్‌లో తొగుట వీర క్షత్రియ సంఘం జిల్లా నూతన కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన కుల బంధువులందరూ కుల ఉన్నతికి, ఐక్యతకు కలిసికట్టుగా కృషి చేయాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చింతశంకర్ మాట్లాడుతూ కులం ఉన్నతిక ఐక్యతకు విద్యాభివృద్ధికి నా వంతు కృషిచేసి బంగారు బాటలు వేసేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి మురళీమోహన్, కోశాధికారి మంచాల బాలరాజ్, ఉపాధ్యక్షులు జల్లు వెంకటస్వామి, మేకల సురేష్, మహాదేవ్, పూస లక్ష్మినారాయణ, సంఘ నారాయణ, భోగాది బాలయ్య, భక్తులు రమేష్, పెద్దకోట్ల రాకేష్, పూడూరు శ్రీను, కొంత అశోక్, భక్తుల నర్సింలు, దేవరకొండ రమేష్, చింత లక్ష్మినారాయణ, అజయ్ పాల్గొన్నారు.

మిషన్ కాకతీయకు ఎనిమిదేళ్లు..

వనపర్తి ప్రతినిధి,మార్చి 12 ప్రభాతవార్త : మిషన్ కాకతీయ పథకం ప్రారంభించి ఎనిమిదేళ్లు పూర్తయిన సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు, శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని పరుకోన్ చెరువులో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ చెరువు నీటిలో దీపాలు వదిలి, కొవ్వొత్తులు వెలిగించారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టుయాదవ్, మార్కెట్ ఛైర్మన్ పలుస రమేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, శ్రీరంగాపూ ర్ సర్పంచ్ వినిలారాణి కుర్మయ్య, ఉపసర్పంచ్ చీర్ల సాగర్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్. వెంకటస్వామి, గ్రామ అధ్యక్షులు మహేష్‌గౌడ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు గౌడ్‌నాయక్, నాయకులు గొడుగు సత్యనారాయణ, పరశురాం యాదవ్, గుంటి వెంకటేష్, కేశపాగ శ్రీనివాసులు, నాగశేషి, తిరుపతయ్య, పిల్లికండ్ల కురుమన్న, బాలయ్య, మేకల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం..

టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మెన్ డా.జి.చిన్నారెడ్డి.

పెబ్బేరు,మార్చి 12 ప్రభాతవార్త: దేశంలో రాష్ట్రంలో దేశంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మెన్ డా. జి.చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బునాదిపురం ,రంగాపురం, రాంపురం, కొత్తూరు, శాఖాపూర్, తోమాలపల్లి, కంచిరావుపల్లి తాండాల్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాత్ సే హాత్ జోడో పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చిన్నారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అవినీతి అక్రమాల ప్రభుత్వాలు ఉన్నాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఆ ప్రభుత్వాలను తరిమికొట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజవర్ధాన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరాములు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

9ఏళ్లు పూర్తి చేసుకున్న మిషన్ కాకతీయ పథకం..

చెరువులో దీపారాదన చేసిన మండల బీఆర్ఎస్ నాయకులు

శ్రీరంగాపురం,మార్చి 12 ప్రభాతవార్త: మండల కేంద్రంలొని పరుకోన్ చెరువులో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమం 9ఏళ్లు ముగించుకొని విజయవంతం కావడం వలన మండల బీఆర్ఎస్ నాయకులు చెరువులో దీపారాదన చేసి తెప్పోత్సవం వదలడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినిలరాణి కురుమయ్య, ఉపసర్పంచ్ చీర్ల శివ సాగర్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఆర్.వెంకటస్వామి, గ్రామ అధ్యక్షులు మహేష్ గౌడ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు గౌడ్ నాయక్, నాయకులు గొడుగు సత్యనారాయణ, పరుషరాం యాదవ్, గుంటి వెంకటేష్, తెలుగు కృష్ణయ్య, శటమోని సూరయ్య, కేశపాగ శ్రీనివాసులు, నాగశేషి, తిరుపతయ్య, పిల్లికండ్ల కురుమన్న, బాలయ్య, మేకల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్

గద్వాల ప్రతినిధి,మార్చి 12 ప్రభాతవార్త : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఎన్నికల సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 877 ఓటర్లు ఉన్నారని 11 పోలింగ్ కేంద్రాలైన గద్వాలలోని మహారాణి ఆదిలక్ష్మి డిగ్రీ కళాశాల 482, ధరూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 40, గట్టు జిల్లా పరిషత్ హైస్కూల్ 22, వడ్డేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ 76, రాజోలి జిల్లా పరిషత్ హైస్కూల్ 24, అలంపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ 60, ఇటిక్యాల జిల్లా పరిషత్ హైస్కూల్ 54, మానవపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ 33, ఉండవల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ 29 మంది ఓటర్లు ఉన్నట్లు, 11 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. నేడు ఉదయం 8 గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు. ఈ ఎన్నికలలో పిఓల 11, ఎపిఓలు 11, ఓపిఓలు 12, మైక్రో అబ్జర్వర్లు 11, సెక్టోరియల్ ఆఫీసర్లు 5, రూట్ ఆఫీసర్లు 5 మొత్తం 55 నోడల్ అధికారి, డిస్ట్రిబ్యూషన్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొంటారని తెలిపారు. పోలింగ్‌లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, ఓటింగ్ కంపేర్మెంట్ కనపడకుండా లైవ్ వెబ్ క్యాస్టింగ్ చెక్ చేసుకోవాలన్నారు. బ్యాలట్ పేపర్ అందించడం, సీరియల్ నంబర్ వారిగా ఎటువంటి సమస్య రాకుండా చూడాలని, పిఓ డైరీ, పేపర్ సీల్ అకౌంట్ అన్ని క్రాస్ చెక్ చేసుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలట్ బాక్సులు ఏజెంట్లతో సంతకం తీసుకుని హైదరాబాద్‌కు చేర్చే వరకు మైక్రో అబ్జర్వర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక వీల్‌ఛైర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు, ఎస్సీ కార్పోరేషన్ ఈడి రమేష్‌బాబు, గోవిందునాయక్, సంబంధిత అధికారులు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

పోలింగ్ సామాగ్రితో వెళ్తున్న సిబ్బంది

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం..

వనపర్తి ప్రతినిధి,మార్చి 12 ప్రభాతవార్త: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ అన్నారు. సోమవారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించనున్న మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు వనపర్తి జిల్లాలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఉదయం ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ స్టేషన్లు కేటయించారు. అనంతరం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు మాస్టర్ ట్రైనర్ ద్వారా తుది విడత శిక్షత ఇచ్చారు. అనంతరం ఆయా పోలింగ్ స్టేషల్ ల వారిగా పోలింగ్ మెటీరియల్, పోస్టల్ బ్యాలెట్ తదితర మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఓటర్లకు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 7పోలింగ్ కేంద్రాలు 5రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 7పోలింగ్ కేంద్రాలకు అవసరమైన పోలింగ్ సిబ్బంది, వెబ్ క్యాస్టర్, మైక్రో అబ్జర్వర్లు, సెక్టోరియల్ అధికారులు, నోడల్ అధికారులు, పోలింగ్ సిబ్బందిని ఎంపిక చేసి విధులు కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బందికి గాని ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగాపూర్తి చేసినట్లు తెలిపారు. మెటీరియల్ తీసుకున్న తరువాత రూట్ల వారిగా కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అప్పగించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఎన్నికలు నిర్వహించి ప్రత్యేక ఎస్కార్ట్ ద్వారా పోలింగ్ బాక్స్‌లను హైదరాబాద్ లోని రిసిప్షన్ సెంటర్ కు చేరవేసి అప్పగించే విధంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, భయభ్రాంతులకు గురికాకుండా తమ ఓటు నిర్భయంగా ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు తన ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణుగోపాల్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు సెక్టోరియల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ఏపీఓలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

ఉపాధ్యాయ ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా ఇంచార్జీ కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్.

అధికారులా..బ్రోకర్లా..?

ఖనిజ సంపదను దోచేస్తున్న,

కాంట్రాక్టర్లకు వత్తాసు పలకడం సిగ్గుచేటు..

పులిగుట్టపై మీ ఆటలు సాగనివ్వం.. బీసీ పొలిటికల్

జేఏసీ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్..

వనపర్తిప్రతినిధి,మార్చి12 ప్రభాతవార్త: చట్టప్రకారం చేయాల్సి అధికారులు, బ్రోకర్లుగా మారి ఖనిజ సంపదను కాంట్రాక్టర్లకు దోచిపెట్టేలా వ్యవహరించడం సిగ్గుచేటని, అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న మైనింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తకోట మండల కేంద్రంలో అమడబాకుల గ్రామస్తులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమడబాకుల గ్రామం పులిగుట్టలో పలుగురాళ్లు తవ్వకాలకు సంబందించిన లీజు అయిపోయిన తరువాత కూడా కాంట్రాక్టర్లు అక్రమంగా తవ్వడానికి వస్తే అనుమతి పత్రాలు చూపండని అడిగిన గ్రామస్తులపై కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేయడమే కాకుండా గ్రామంలో లేని కృష్ణయ్య అనే వ్యక్తి పై కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ లు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి ఒకేరోజులో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు మనిగిళ్ల గ్రామానికి చెందిన బాదితుడు శివ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదుపై ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదని, చట్టాలు సామాన్య ప్రజలకేనా..మీకు వర్తించవా అని పోలీసు అధికారులను ప్రశ్నించారు. వనపర్తి ఆర్డీఓ చర్చల పేరిట కాంట్రాక్టర్లను, గ్రామస్తులను పిలిచి పులిగుట్ట తవ్వకాలకు సహకరించాలని గ్రామస్తులను కోరడం విడ్డూరంగా ఉందని నిజంగానే అనుమతులు ఉంటే అనుమతిపత్రాలు చూపించకుండా పోలీసులతో భయపెట్టించాల్సిన అవసరం లేదని అన్నారు. అనుమతులు లేకుండా తవ్వకాలు చేపడితే అడ్డుకోవాల్సిన మైనింగ్ అధికారులతో పాటు రెవెన్యూ, పోలీసు అధికారులే కాంట్రాక్టర్ల తరుపున వకాల్తా పుచ్చుకోవడం సరికాదని అన్నారు. పులిగుట్ట పై జాతీయ బీసీ కమీషన్ లో కూడా ఫిర్యాదు చేశామని త్వరలో జిల్లా అధికారులు ఢిల్లీ తిరగాల్సి వస్తుందని హెచ్చరించారు. మైనింగ్ లీజు ముగిసిన తరువాత గ్రామ కమిటీ తీర్మానం లేకుండా రెన్యువల్ అయ్యే ప్రసకేనత లేదని, అదేవిధంగా కాలుష్య నియంత్రణ మండలి సర్టిఫికేట్ కూడా లేదని అన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి పులిగుట్టపై అక్రమంగా తవ్వకాలకు ప్రయత్నిస్తున్న కాంట్రాక్టర్లపై వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకొని ఖనిజ సంపదను రక్షించాలని లేనిపక్షంలో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ మండల కన్వీనర్ అంజన్న యాదవ్, మదనాపురం మండల కన్వీనర్ మహేందర్ నాయుడు, అడ్డాకుల మండల కన్వీనర్ శేఖర్ గౌడ్, అమడబాకుల గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాము యాదవ్, సురేంద్ర చారి, ప్రకాశ్ శెట్టి, బాలరాజు, చంద్రశేఖర్, కురుమూర్తి, సాయి, రామాంజనేయులు, కృష్ణ మోహన్, గణేష్, భాస్కర్, బాలు, శివ, కావలి రాజు, వాకిటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్

తెలంగాణలో మహిళలకు ప్రాధాన్యం..!

- మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి వి.శారద

సమావేశంలో పాల్గొన్న మహిళలు

సమావేశంలో మాట్లాడుతున్న శారద

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 12,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అనేక పథకాలు రూపొందించి మహిళలు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి వి శారద అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మోనప్పగుట్ట,మోనేశ్వర స్వామి ఆలయం కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న రెండు పడకల గదులను కూడా మహిళల పేరిట ఇస్తున్నారని, ఇటీవల ప్రవేశపెట్టిన సొంత ఇంటి నిర్మాణ పథకానికి కూడా గృహలక్ష్మి పేరు పెట్టారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, ఏ అంశంలోనూ తక్కువ కాదని, పేర్కొన్నారు. ఒక గృహిణి తన పిల్లలను ఎంతో క్రమశిక్షణతో పెంచి ప్రయోజకులను చేయ డం ద్వారా తన కుటుంబానికి కాకుండా మొత్తం సమాజానికి మంచి పౌరులను అందిస్తున్న ఘనత లభిస్తుందన్నారు. కార్యక్రమానికి హాజరైన మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతి, మహిళా మండలి సభ్యులు తాటి లక్ష్మి,సుజాత,విమల,వసంత,పద్మ,సహేరా పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన మహిళలు..

మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని కలిసిన తాటిపాముల గ్రామస్థులు..

శ్రీరంగాపురం,మార్చి 12 ప్రభాతవార్త: మండల పరిధిలోని తాటిపాముల గ్రామ బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని ఆదివారం హైదరాబాద్ మంత్రుల నివాసంలో కుంటి తాండ, ఆర్య తాండ ప్రజలు కలిసి రెండు తాండాలకు సంబందించిన సమస్యలను మంత్రికి వివరించారు. బీటీ రోడ్డు, ఇండ్లు, సీసీ రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ పోల్స్ అవసరం ఉన్నాయని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి స్పందించి మీకు బీటీ రోడ్డు మంజూరు అయ్యిందని ఈనెల 21వ తేదీ తరువాత తానే స్వయంగా వచ్చి కొబ్బరికాయ కొడతా అని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాగే కొత్త రోడ్డు మంజూరు చేస్తానని, వీటితో పాటు తాండాలలో టెంపుల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని అలాగే సీసీ రోడ్డు, డ్రైనేజీ కూడా కొంత నిధులు మంజూరు చేస్తానని మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల గ్రామ సర్పంచ్ సత్యం యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నవీన్ రెడ్డి, చక్రవర్తి యాదవ్, బలరాము, లోక్య, శివరాజు, అంజి, తిరుపతి, బుడ్డ బిచ్చ సేవియా, మల్లేష్, రెండు తాండాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ మంత్రుల సముదాయంలో మంత్రిని కలిసిన సర్పంచ్ సత్యం యాదవ్

సమాజ సేవకురాలు సాయిలక్ష్మి..

మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 12,ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో విశ్వ బ్రహ్మణ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో కృషి చేసిన మహిళలను సన్మానించారు. ఈమేరకు సమాజ సేవకురాలు సాయిలక్ష్మి యాదవ్ గారిని సన్మానించారు. సమాజ సేవలో ఆమె ముందుంటుందని,నేటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తుంద న్నారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సువర్ణ కుమారి, మాట్లాడుతూ మహిళగా సమాజ సేవలో ముందుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బెల్లం మాధవి పాల్గొన్నారు.

నిద్రలోనే వ్యక్తి మృతి..

లింగాల,మార్చి 12 ప్రభాతవార్త : మండల పరిధిలోని దత్తారం గ్రామానికి చెందిన జి. బాలలక్ష్మయ్య (47) ఆదివారం తెల్లవారుజామున మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. శనివారం రాత్రి తిన్న తర్వాత భార్యభర్తలిద్దరు నిద్రపోయారు. ఆదివారం తెల్లవారుజామున భార్య రేణుక భర్తను పిలిచినా పలకకపోవడంతో ఏడుస్తూ ఇంటి పక్కన వారిక చెప్పడంతో వచ్చి చూసేసరికి మృతి చెందినట్లు తెలిపారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నాలుగో వార్డు సభ్యునిగా గెలుపొందారు. వీరు మృతి చెందడం చాలా బాధాకర మన్నారు. మృతునికి భార్య రేణుక, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

ఉరేసుకుని వ్యక్తి మృతి..

మూసపేట,మార్చి 12 ప్రభాతవార్త : మూసపేట మండల పరిధిలోని తుంకిలిపూర్ గ్రామంలో ఉరేసుకుని పూజారి కొండన్న (55) అనే వ్యక్తి మృతి చెందాడు. ఆదివారం మూసపేట ఎస్సై నరేష్ కథనం ప్రకారం తుంకిలీపూర్ గ్రామస్తులు ఆదివారం ఊరి బయటకు వనభోజనాలకు వెళ్లారని వనభోజనాలకు వెళ్లే విషయమై గ్రామానికి చెందిన పూజారి కొండన్న భార్యతో గొడవపడి ఉరేసుకుని మృతి చెందాడని ఎస్సై నరేష్ తెలిపారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న గొంగళ్ల రంజిత్‌కుమార్..

గద్వాల ప్రతినిధి,మార్చి 12 ప్రభాతవార్త : గద్వాల నియోజకవర్గంలో మేకలసోంపల్లి, పావ నంపల్లె, జమ్మిచెడు, అలంపూర్ నియోజకవ ర్గంలో చాగాపురంలో జరిగిన వివాహ వేడుక ల్లో గొంగళ్ల రంజిత్‌కు మార్ పాల్గొని నూతన వధూవరులకు శుభా కాంక్షలు తెలియజేశా రు. అనంతరం పట్టణంలోని బీరెల్లి రోడ్డులో కెటిదొ డ్డి జడ్పీటిసి రాజశేఖర్ గృహ ప్రవేశానికి, బిజ్జారంలో రాముడు గృహప్ర వేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న,నాయకులు ప్రేమ్‌రాజ్, రంగస్వామి, గోపా ల్, అంజి, నేతన్న, భూపతినాయుడు, దస్తగిరిగౌడ్ పాల్గొన్నారు.

పూర్వ వి